
www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శుక్రవారం | 07 | ఆగస్టు | 2026 | పేజీలు: 08



## చరితార్థుడు జయశంకర్

తెలంగాణ స్ఫూర్తికి జయశంకర్ చిరస్మరణీయం

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

2



# తాగునీటికి తండ్లాట!

గుక్కెడు నీటికి దేశాయిపేట వాసుల అవస్థలు

ముందస్తు ప్రణాళికలు లేని సంబంధిత శాఖ అధికారులు

మాపై దృష్టి పెట్టాలని

మంత్రి కొండా సురేఖను వేడుకుంటున్న స్థానికులు

**వరంగల్, అక్షిత బ్యూరో:** తాగునీటికి తండ్లాట ఆరంభమైంది. గుక్కెడు నీటికి దేశాయిపేట అల్లాడుతుంది. గత మూడు రోజులుగా దేశాయిపేట వాసులకు త్రాగునీరు రావడం లేదు తలాపున సముద్రం ఉన్న చుక్క మంచినీటికి దేశాయిపేట గ్రామస్తులు నోచుకోవడం లేదు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ దేశాయిపేట ఫిల్టర్ బెడ్ కు ఆనుకొని ఉన్న ప్రజలకు మంచినీరు అందడం లేదు. ఎటువంటి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టకుండా సీకేఎం కళాశాల ముందు ఉన్నటువంటి కల్వర్టు రోడ్డు విస్తరింపు పనులు జరుగుతున్న నేపథ్యంలో మంచినీటి సరఫరా సిబ్బందికి, రోడ్డు వేస్తున్న సిబ్బందికి సమన్వయం లోపించి, దీని ఫలితంగా దేశాయిపేట వాసులకు గత మూడు రోజులుగా మంచినీరు రావడం లేదు. ప్రజా సమస్యలను పట్టించుకునే నాధుడే లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు మరమ్మత్తులు ..మిగతా 2లో



# జయశంకర్ సేవలు చిరస్మరణీయం

## కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, అక్షిత ప్రతినిధి:** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని శాస్త్రీయంగా, చారిత్రకంగా దేశానికి చాటిచెప్పి, ఉద్యమానికి భావజాలాన్ని అందించిన గొప్ప విద్యావేత్త, మేధావి, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ఆచార్య జయశంకర్ చేసిన సేవలు, త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కలెక్టర్ అన్నారు. సమాజ అభ్యున్నతి, ప్రాంతీయ సమాన అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ఆయన నిరంతరం పాటుపడ్డారని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ ..మిగతా 2లో




## పకడ్బందీగా పంద్రాగస్టు
# వేడుకల ఏర్పాట్లు

కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, అక్షిత బ్యూరో :** పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ ..మిగతా 2లో


## మెరుగైన వైద్య
# సేవలు అందించాలి

లింగాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

అప్పాయపల్లి ఫామ్ పాండ్ నిర్మాణ పనులు పరిశీలన

నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** మారుమూల గ్రామాల్లో నివసించే ప్రజలకు పట్టణ ప్రాంతాల్లో లభించే స్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల ద్వారా ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన ..మిగతా 2లో

## తాగునీటికి తండ్లాట !

**మొదటి పేజీ తరువాయి...**

జరుగుతున్న క్రమంలో ప్రజలకు మంచినీరు అందించవలసిన పైపులైను రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న సిబ్బంది పూర్తిగా తెంపివేశారు. ఫలితంగా ప్రజలు మంచినీటికి నోచుకోవడం లేదు. కనీసం తాత్కాలికంగా ప్రజలకు మంచినీరు అందించ వలసిన అధికారులు ప్రజాప్రతినిధులు ప్రయత్నాలు ఏవి సాగించడం లేదు. ఎక్కడో ఒకచోట అరకొరగా తమకు అనుకూలంగా ఉండే వారికి మాత్రమే మంచినీరు ట్యాంకుల ద్వారా సరఫరా చేస్తూ మిగతా ప్రజలందరినీ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రస్తుత పాలక మండలి గడువు ముగియడంతో ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తున్న వారు కూడా ఉన్నతాధికారుల వత్తిళ్ళకు లోనై ప్రజాసేవను పూర్తిగా విస్మరించి తమకు అనుకూలంగా ఉన్న వారికే సేవలందిస్తున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వెంకన్న, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వెంటనే ఈ విషయమై తగు చర్యలు చేపట్టి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకొని మంచి నీటికి ఇబ్బంది పడుతున్న ప్రజల బాధలు తీరేలా తాత్కాలిక ఏర్పాట్లు చేసి ప్రజలకు మంచినీరు అందించాలని అలాగే ఇటువంటి అప్రకటిత అభివృద్ధి వంటిది జరిగినప్పుడు ప్రజలను మేల్కొనేలా చైతన్య పరచాలని ముందస్తు సమాచారం అందించి ప్రజలకు తాత్కాలిక ఏర్పాట్లు చేసేలా అధికారులు ప్రజా ప్రతినిధులు స్థానిక వరంగల్ తూర్పు ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి కొండా సురేఖ దృష్టి సారించాలని, మంచి నీరు అందక ఇబ్బంది పడుతున్న ప్రజలు కోరుతున్నారు.

## జయశంకర్ సేవలు చిరస్మరణీయం

**మొదటి పేజీ తరువాయి...**

జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి నిర్మలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

## పకడ్బందీగా పంద్రాగస్టు వేడుకల ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి...**

శ్రీనివాసరెడ్డి , అదనపు డీసీపీ వెంకటరమణతో కలిసి వివిధ శాఖల అధికారులతో పంద్రాగస్టు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. వేడుక సజావుగా సాగేలా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రోటోకాల్ సమస్య తలెత్తకుండా నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేదిక వద్ద సీటింగ్, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. దేశభక్తి పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం కురిసినా ప్రోగ్రాంకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని, ప్రోటోకాల్ నిబంధనలు పాటిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు.వివిధ శాఖల పనితీరు తెలిసేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, గృహ నిర్మాణ శాఖ, ఆర్టీసీ, వైద్యశాఖ, పంచాయతీరాజ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల పనితీరు తెలిసేలా ప్రత్యేక స్టాల్స్ , శకటాలు ఏర్పాటు చేయించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించే రుణాలతో కూడిన స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. సెర్ప్, మెప్మా ఆధ్వర్యంలో తయారుచేస్తున్న ఉత్పత్తులను ప్రదర్శించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల శకటం, డ్రగ్స్ నియంత్రణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలతో శకటం ఏర్పాటు చేయాలన్నారు.ఎల్ నినో వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా తీసుకుంటున్న చర్యలతో స్టాల్ ఏర్పాటు చేయాలని ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, ఫిషరీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలకు హాజరయ్యే అతిథులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలకు విద్యార్థులకు మీడియా కు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అవసరమైన తాగునీరు, టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి





**మొదటి పేజీ తరువాయి...**

లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

గురువారం అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా లింగాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి అక్కడి వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వైద్యులు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, చికిత్స విధానం, ప్రసూతి సేవలు, అత్యవసర వైద్య సేవలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సత్వర వైద్యం అందించాలని, వైద్య సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా గిరిజన, మారుమూల గ్రామాల ప్రజలు ఆరోగ్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా స్థానికంగానే మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సేవాభావంతో పనిచేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా కృషి చేయాలని ఆదేశించారు.

ప్రతినెల ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని, బ్లడ్ శాంపిల్స్ ఎన్ని సేకరిస్తున్నారని, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల పైన దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులకు సూచించారు. ప్రసవ గది, ల్యాబొరేటరీ గది, నీ పరిశీలించారు. రికార్డులను కూడా ఈ సందర్భంగా పరిశీలించి ఓపి సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఎంతమంది అవుట్ పేషెంట్లు వస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

అంతకుముందు లింగాల మండలంలో పరిధిలోని అప్పాయపల్లి గ్రామ రైతు మల్లయ్య పొలంలో వి.బి.జీ. రాంజీ పథకం కింద నిర్మిస్తున్న ఫామ్ పాండ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ నాణ్యత, పనుల పురోగతి, పనుల అమలు తీరు, రైతులకు కలిగే ప్రయోజనాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వర్షపు నీటిని నిల్వ చేసేందుకు, భూగర్భ జలాల పెరుగుదలకు, సాగునీటి అవసరాలను తీర్చడంలో ఫామ్ పాండ్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న నీటి సంరక్షణ కార్యక్రమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వాలంటే నాణ్యతతో పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామంలో మొత్తం మూడు ఫామ్ పాండ్లు నిర్మిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పనులను నిర్దేశిత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజాధనం సద్వినియోగం అయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు నేరుగా చేరేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అందించే ప్రతి సేవలో పారదర్శకత, జవాబుదారీతనం, నాణ్యత ఉండాలని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ వెంట లింగాల తహసిల్దార్ వెంకటేష్, గ్రామ సర్పంచ్ విజయకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# చరితార్థుడు జయశంకర్

### తెలంగాణ స్ఫూర్తికి జయశంకర్ చిరస్మరణీయం

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్,అక్షిత ప్రతినిధి:** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి బలమైన పునాదిగా నిలిచాయని, ఆయన చూపిన మార్గం భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సైబరాబాద్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ జోన్ దుండిగల్ సర్కిల్లో బౌరంపేట్ వార్డులో గురువారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలే ఉద్యమానికి అసలైన బలమనే భావనను జీవితాంతం ఆచరణలో చూపించిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ఆత్మగౌరవం, స్వీయ పాలన కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.

తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ జయశంకర్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి జీవితాంతం అంకితభావంతో సేవలందించిన జయశంకర్ ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని చెప్పారు. ఆయన ఆశయ సాధనకు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు సాంబశివ రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, వేముల శ్రీనివాస్, ధర్మారెడ్డి, బాల్ రెడ్డి, సాయిరెడ్డి సురేందర్ రెడ్డి, టీఎస్ రెడ్డి, నర్సింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళీ యాదవ్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



# తల్లిపాలే శిశువుకు తొలి టీకా



జిల్లా కలెక్టర్ డా. సత్య శారద




వరంగల్, అక్షిత బ్యూరో: ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం వరంగల్ సి.కె.ఎం. ఆసుపత్రిలో నిర్వహించిన తల్లిపాల అవగాహన కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణీలు, వారి కుటుంబ సభ్యులు ప్రజలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శిశువు జన్మించిన మొదటి గంటలోపే వచ్చే ముర్రుపాలను తప్పనిసరిగా శిశువుకు పట్టించాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని పెంపొందించడంతో పాటు అవసరమైన పోషకాలను అందిస్తాయని తెలిపారు.

తల్లిపాలు తాగిన పిల్లలకు డయేరియా, న్యూమోనియా, కామెర్లు (జాండిస్) వంటి వ్యాధులు వచ్చే అవకాశం తగ్గుతుందని, మెదడు ఎదుగుదల మెరుగుపడుతుందని, తల్లి-బిడ్డల మధ్య అనుబంధం బలపడుతుందని పేర్కొన్నారు.

అదేవిధంగా తల్లులకు ప్రసవానంతర రక్తస్రావం తగ్గడం, గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి చేరుకోవడం, స్థూలకాయం తగ్గడం, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మరియు టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం తగ్గడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు.

శిశువుకు మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తరువాత తల్లిపాలతో పాటు వయస్సుకు తగిన పరిపూరక ఆహారాన్ని అందించాలని సూచించారు. బాలింతలు తగినంత నీరు తాగుతూ, సమతుల్య పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లిపాల ఉత్పత్తి మెరుగుపడుతుందని తెలిపారు.

అవసరానికి మించి తల్లిపాలు ఉత్పత్తి అయ్యే తల్లులు మిల్క్ బ్యాంక్‌కు పాలను దానం చేయాలని, ఆ పాలను అవసరమైన శిశువులకు అందించడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. అలాగే తక్కువ బరువుతో పుట్టిన శిశువులకు కంగారూ మదర్ కేర్ విధానాన్ని పాటించడం ద్వారా వెచ్చదనం, రక్షణ మరియు మెరుగైన ఎదుగుదల లభిస్తుందని వివరించారు.

గర్భధారణ సమయంలోనే సాధారణ ప్రసవానికి మానసికంగా, శారీరకంగా సిద్ధం కావాలని, సాధారణ ప్రసవం ప్రతి తల్లికి జీవితంలో ఒక అద్భుతమైన అనుభూతి అని, అవసరం లేనప్పుడు శస్త్రచికిత్స ప్రసవాలను ప్రోత్సహించకూడదని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి, సి.కె.ఎం. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. లక్ష్మీదేవి జిల్లా సంక్షేమ అధికారిని రాజమణి, ప్రోగ్రామ్ అధికారులు డా. ఐ. ప్రకాష్, డా. రాజమౌళి, డా. సజిదా, డా. ఇక్తాదార్ అహమ్మద్, డా. అరుణ్ జోషి, ఆర్.ఎం.ఓ. డా. సృజన్ బాబు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి

### సత్తుపల్లి విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో నివాళులు

### ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపు



సత్తుపల్లి, అక్షిత న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించి, జీవితాంతం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కులు, అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్. వ్యక్తిగత పదవులు, ప్రయోజనాల కంటే తెలంగాణ సమాజ సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చిన ఆయన జీవితంనేటితరానికిస్ఫూర్తిదాయకం. నిరాడంబర జీవనం, నిష్కళంక వ్యక్తిత్వం, ఉద్యమం పట్ల అచంచలమైన అంకితభావంతో తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తిగా ఆయనను ప్రజలు స్మరించుకుంటున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా నేడు సత్తుపల్లిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ఎస్. కేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రకాశరావు ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయనఅందించినసిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని, ఆయన ఆశయాలుభావితరాలకుస్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలోసంఘనాయకులు కేశవరెడ్డి,ప్రకాశరావు,కమిటీ సభ్యులు రామిశెట్టి సుబ్బారావు, డి. కృష్ణయ్య, సాంబశివరెడ్డి, బి. మధుసూదన రాజు తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలనుస్మరించుకున్నారు.

# మహనీయులకు నివాళులు

### షాద్ నగర్ తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి మరియు గద్దర్ వర్ధంతి వేడుకలు..

### ఫరూక్ నగర్ తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: తెలంగాణలో నిజమైన జాతిపిత రాష్ట్రం కోసం నిస్వార్థంగా పనిచేసిన ఆచార్య జయశంకర్ మాత్రమేనని వెంకట్రాంరెడ్డి అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతి వేడుకలను పట్టణంలోని మండల పరిషత్ ముందు గల ఆ మహనీయుల విగ్రహాల ముందు గురువారం నిర్వహించారు .తెలంగాణ ఉద్యమంలో కూడా ఎలాంటి పదవులు పొందకుండా ఆచార్య జయశంకర్ తన చివరి రోజు వరకు తెలంగాణ కోసం పోరాటం చేశారని అన్నారు. అలాంటి జయశంకర్ జాతిపిత అవుతాడని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టి ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో జయశంకర్ పోషించిన పాత్ర అత్యద్భుతమని అన్నారు. యువతను, విద్యార్థులను ఉద్యమం వైపు నడిపించిన మేధావి ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు.

ప్రజా యుద్ధనౌక గద్దర్ తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో పాటలు పాటలతో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మందిని తెలంగాణ ఉద్యమం వైపు నడిపించి తన గణాన్ని నిర్మించి తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు.

మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు దొడ్డి రవికుమార్, చౌదరి గూడెం అధ్యక్షులు పద్మరం వెంకటేష్ యాదవ్, ఉద్యమ కారులు జంగారి రవి, ,మేకల వెంకటేష్ , రవి కుమార్ గౌడ్, సునీల్ రెడ్డి, అన్నారం బాలు నాయక్,గడ్డమీధ రమేష్, గడ్డం జంగయ్య,యువసత్త అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్, సింధం విటలయ్య, సునీల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..

## పర్యాటక శాఖ ఉద్యోగులపై భౌతిక దాడులు చేస్తే సహించం

### జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహా

### పర్యాటక శాఖ ఉద్యోగుల మెరుగైన వైద్యం కోసం కర్నూల్ హాస్పిటల్‌కి తరలింపు

### ఇద్దరు యువతులను, ముగ్గురు యువకులను అరెస్ట్ చేసిన కొల్లాపూర్ పోలీస్‌లు



కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి: కొల్లాపూర్ మండలం సోమశిల లోని టూరిజం బోటింగ్ పాయింట్ దగ్గర అర్ధరాత్రి 02:00 గంటల సమయంలో ఇద్దరు యువతులు, ముగ్గురు యువకులు బోటింగ్ పాయింట్ దగ్గర అనుమానస్పదంగా తిరుగుతుండటం తో ఎందుకు ఇక్కడ తిరుగుతున్నారు అని ప్రశ్నించిన టూరిజం శాఖ ఉద్యోగులపై దేవరాజు, శివ ల పై రక్తశ్రవం జరిగేలా హైదరాబాద్ నుంచి వచ్చిన వారు భౌతిక దాడులు చేసారు. మద్యం మత్తులో టూరిజం శాఖ సిబ్బందిపై భౌతిక దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. టూరిజం శాఖ సిబ్బందిని ముందుగా కొల్లాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా మెరుగైన వైద్యం కొరకు కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.

# కృష్ణమ్మ పరవళ్లతో జూరాలలో పెరుగుతున్న నీటిమట్టం

### ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల కృష్ణా నదిలో ఉధృత పరవళ్ళతో పెరుగుతున్న నీటిమట్టం



నారాయణపేట జిల్లా, అక్షిత ప్రతినిధి : ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల కృష్ణమ్మ పరవళ్లతో జూరాలలో భారీగా నీటిమట్టం పెరుగుతోంది.మక్తల్ మండలంలోని దత్తాత్రేయ స్వామి పుష్కర ఘాట్ వద్ద నెలకొల్పిన కృష్ణవేణి విగ్రహం కట్టకు అడుగు దూరం దిగువన నది ఉధృతంగా ప్రవహిస్తోంది.జూరాల ప్రాజెక్టు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఎగువ కృష్ణా నుంచి 2 లక్షల 20 వేల క్యూసెక్కుల నీరు చేరుతోంది.అలాగే భీమా నది నుంచి 1లక్షా 10 వేల క్యూసెక్కుల నీరు జూరాల ప్రాజెక్టుకు వస్తోంది.ఇక్కడి నుంచి జూరాల కుడి,ఎడమ కాలువలకు,భీమా రిజర్వాయర్లకు,విద్యుత్ ఉత్పత్తి అవసరాలకు నీటిని వినియోగిస్తుండగా,33 గేట్లను పైకెత్తి స్పిల్‌వే ద్వారా 2 లక్షల 20 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# తెలంగాణ గీతం.. ఉద్యమానికి ప్రాణం..

## గద్దర్ అన్న సేవలు అజరామరం..

**ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ఉద్యమ వీరుడికి ఘన నివాళి..**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ ఆటగా.. పాటగా.. ఉద్యమ గీతంగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు గద్దర్ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశంసించారు. గద్దర్ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని మండల పరిషత్ వద్ద ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా తన పాటతో ప్రజల్లో చైతన్యాన్ని నింపుతూ తెలంగాణ ఉద్యమంలో కూడా పాటల ద్వారా ప్రజా చైతన్యం తెచ్చి నిరంతరం జనం కోసమే పని చేసిన నిస్వార్థ నాయకుడు గద్దర్ అని కొనియాడారు. నక్సలైట్ గా ముద్ర వేసినా, బుల్లెట్లను శరీరంలోకి దించిన అదరక, బెదరక ఎన్నో ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోసారని అన్నారు. ఆయన సేవలను గుర్తించినందుకే సినీ కళాకారులకు ఇచ్చే పురస్కారాలకు గద్దర్ అవార్డులోని సీఎం రేవంత్ రెడ్డి నామకరణం చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ను అధికారంలోకి వస్తే చూడాలని ఆయన ఎంతో ఆశించారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే ఆయన వెళ్లిపోవడం బాధాకరమని అన్నారు. నిస్వార్థ నాయకుడిగా నిరంతరం ప్రజల కోసమే పని చేసిన ఆయన పేరు ఎప్పటికీ చిరస్థాయిగా గుర్తుండిపోతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు, జేఏసి నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# తల్లి ,బిడ్డల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ముల్కనూర్ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి**



**భీమదేవరపల్లి, అక్షిత ప్రతినిధి:** తల్లి, బిడ్డల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంగన్వాడి ఆరవ సెంటర్ లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ బాలింతలు, గర్భవతులు, చిన్నారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. గర్భవతులు, బాలింత ల ఆరోగ్యం కోసం అంగన్వాడీల పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిపాలు రోగ నిరోధక శక్తిని కలిగి ఉంటాయనే విషయాన్ని తల్లులు గ్రహించాలన్నారు . ఆరు నెలల పాటు చిన్నారులకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. ఇతర పదార్థాలు అందించవద్దన్నారు. గర్భవతులు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే రోగ నిరోధక శక్తి టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. గోరింటాకు వేడుకలు జరిపారు. చిన్నారులకు యూనిఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు పోచంపల్లి రాజిరెడ్డి, సిడిపిఓ స్వరూప రాణి, సూపర్వైజర్ పారిజాతం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నరేందర్ గౌడ్, వార్డు సభ్యులు సుంచు చంద్రమౌళి. అంగన్వాడి టీచర్లు చుంచు రజిత, గుర్రాల లలిత ,పెనాల శోభ, దొంగల రాధిక, చిట్కూరి రాధ, జాలి సరోజన, గుడికందుల నిర్మల, రమాదేవి, హెల్త్ సూపర్వైజర్ రత్నప్రభ, ఏఎన్ఎం కళ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సుధారాణి, ఆశా కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.


# గద్వాల కలెక్టరేట్‌లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా...**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాల అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసి, తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.





జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే శ్వాసగా, ఆశయంగా భావించి తన జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. జయశంకర్ ఉద్యమ నాయకుడిగానే కాక తెలంగాణ ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ రాష్ట్ర భవిష్యత్ దిశను సైద్ధాంతికంగా నిర్దేశించిన మహా మేధావి అని ప్రశంసించారు.

ప్రొఫెసర్ జయశంకర్ రచనలు, ఉపన్యాసాలు, పరిశోధనలు తెలంగాణ ఉద్యమానికి మేధస్సుతో పాటు మార్గదర్శకత్వాన్ని కూడా అందించాయన్నారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణం వెనుక ఉన్న జయశంకర్ విద్యారంగంలో చేసిన కృషి, సమానత్వం, ప్రాంతీయ న్యాయం వంటి అంశాలపై ఆయన చేసిన అధ్యయనాలు ఈ తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు

కొత్తపల్లి జయశంకర్ జీవితాంతం తెలంగాణ హక్కుల కోసం పోరాడిన మహానేతలలో ప్రముఖులుగా నిలిచిపోతారని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో మంజుల, పలువురు జిల్లా అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# మా చేనేత బతుకులు మారేనా!

**రాజన్న సిరిసిల్ల జిల్లాలో చేనేత కార్మికులకు తీవ్ర ఇబ్బందులు**

**80--85 ఏళ్ల వృద్ధులే చేనేత మగ్గం నేస్తున్నారు**

**పెన్షన్‌పై పోరాటం**





**రాజన్న సిరిసిల్లఅక్షిత బ్యూరో:** తెలంగాణ చేనేత క్షేత్రానికి చిరకాల గర్వకారణంగా నిలిచిన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చేనేత కార్మికుల బతుకులు మాత్రం మారడం లేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆశలు లేకపోవడంతో వృద్ధులైన చేనేత కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. సుమారు 80 నుంచి 85 ఏళ్ల వయసు గల వృద్ధులే ఇప్పటికీ మగ్గం మీదే గడుపుతున్నారు.

ఈ వృద్ధ చేనేత కార్మికులకు ప్రస్తుతం ఆసరా పెన్షన్ కింద రూ.2 వేలు మాత్రమే వస్తోంది. నెలరోజులు పాటు కష్టపడి నేస్తే కూడా వారికి వచ్చే కూలి రూ.3వేల నుండి నుంచి రూ.4 వేల వరకూ కూలి మాత్రమే వస్తుంది. ఈ మొత్తం ఆదాయంతో కుటుంబ అవసరాలు, మందులు, ఆరోగ్య ఖర్చులు చూసుకోవడం చాలా కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

“మా చేతులు మగ్గం మీదే గడిచాయి. కానీ మా బతుకులు మాత్రం మారలేదు. ప్రభుత్వం మా పట్ల పట్టించుకోవడం లేదు” అని స్థానిక చేనేత కార్మికులు వాపోయారు. దీంతో తమకు కనీసం ‘నేతన్న భరోసా’ పథకం కింద రూ.5,వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్ నెరవేరితేనే తమకు కొంత ఊరట కలుగుతుందని, లేదంటే చివరి వయసులో కూడా కష్టాలు తప్పవని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చేనేత కార్మికుల సమస్యలపై స్పందించాలని, వారికి తగిన పెన్షన్, ఆరోగ్య సౌకర్యాలు, మార్కెటింగ్ సాయం అందించాలని స్థానిక సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి చేనేత కార్మికుల బతుకులు మార్చే దిశగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామ అభివృద్ధే మా ధ్యేయం

**ముష్టిపల్లి గ్రామంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు, డ్రైనేజీ పనులు**

**సర్పంచ్ చింతకింది కృష్ణమ్మ విష్ణు**





**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** గురువారం పెద్దకొత్తపల్లి మండలం: ముష్టిపల్లి గ్రామం లో గ్రామ అభివృద్ధితో పాటు మహనీయుల ఆశయాలను గుర్తు చేసుకోవడమే నిజమైన సేవ అనే స్ఫూర్తితో ముష్టిపల్లి గ్రామంలో రెండు ముఖ్యమైన కార్యక్రమాలు సర్పంచ్ చింతకింది కృష్ణమ్మ విష్ణు ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, కోట్లాది మందికి స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కృష్ణమ్మ విష్ణు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణమ్మ విష్ణు మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ ప్రజలకు దిశానిర్దేశం చేశారు. ఆయన కలలు కన్న గ్రామ స్వరాజ్యం, రైతుకు నీరు, విద్యార్థికి విద్య కోసం మనం పనిచేయాలి.ఆయన ఆశయాలను ఆచరణలో చూపడమే మనకు నిజమైన నివాళి అని అన్నారు. గ్రామంలో వర్షాకాల ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలోని డ్రైనేజీ కాలువల శుభ్రత, మరమ్మత్తు పనులను సర్పంచ్ కృష్ణమ్మ విష్ణు స్వయంగా పర్యవేక్షించారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగు, మట్టిని తొలగించి, నీరు సజావుగా వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. ప్రజల ఆరోగ్యమే మా ప్రథమ కర్తవ్యం. మురుగు నిల్వ లేకుండా ఉంటేనే దోమలు, అంటురోగాలు రావు. పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యవంతమైన గ్రామం. ప్రతి ఒక్కరూ సహకరించి ముష్టిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిద్దాం అని కోరారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, పదోవార్డు సభ్యులు చింతకింది పర్వతాలు, ఆరో వార్డు సభ్యులు శాగాది రమేష్, 8వ వార్డు సభ్యులు రాజు, గ్రామ ఏఈఓ రవి, హై స్కూల్ హెచ్ఎం సురేఖ, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల టు సిల్వర్ స్క్రీన్

### సినీ రంగంలో రాణిస్తున్న విద్యాసాగర్

### అవకాశాలు అందిపుచ్చుకున్న యువకుడు

### బలగం సినిమా తో గుర్తింపు



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** తన లక్ష్యం సినిమాల్లో నటించడం. అందుకోసం తిరగని స్టూడియో లేదు.. ఎక్కిన ఆఫీస్ మెట్లు లేవు. చివరగా వేణు బలగం తో అతని దశ మారింది. సినిమాల్లో నటించే అవకాశం దక్కింది. అతనే సిరిసిల్ల బిడ్డ విద్యాసాగర్. సిరిసిల్ల లో పుట్టి పెరిగి గ్రాడ్యుయేషన్ పూర్తిచేశాడు. హైదరాబాద్ లోని ప్రముఖ వి.ఎఫ్.ఎక్స్ కంపెనీ లో జూనియర్ వి.ఎఫ్.ఎక్స్ ఆర్టిస్ట్ గా జాయిన్ అయ్యి అక్కడి నుండి టీం లీడర్ గా అనంతరం సూపర్ వైజర్ ప్రమోట్ అయ్యి తనకంటూ ఒక మంచి స్థాయిని సంపాదించు కున్నాడు. చిన్నప్పటినుండి నటుడు అవ్వాలనే తన కలను సాకారం చేసుకోవాలని ప్రయత్నాలు మొదలు పెట్టాడు. తన కల ముందు ఉద్యోగం కూడా చిన్నది అయ్యింది. తన కలను నెరవేర్చుకోవడం కోసం ఉద్యోగాన్ని వదిలేసి థియేటర్ ఆర్ట్స్ లో చేరి కొన్నాళ్లు నటనలో శిక్షణ తీసుకుంటూ 'వాలి వధ' 'పరాయి' వంటి పలు నాటక ప్రదర్శనలో నటించాడు. ఆ తరువాత షార్ట్ ఫిలిమ్స్, సినిమాల్లో అవకాశాల కోసం ఆఫీస్ ల చుట్టూ తిరుగుతూ లిజెర్స్లి కొత్త పోరదులిలో అవకాశాల్ని అందుకున్నాడు. ఇలా ఒక్కొక్క ప్రయత్నాన్ని, ఒక్కొక్క అవకాశాన్ని అందిపు చ్చుకుంటూ కొనసాగుతున్న క్రమంలో కరోనా మహమ్మారి రూపంలో ప్రపంచంతోపాటు విద్యా సాగర్ నీ కూడా వణికించింది. అలాంటి పరిస్థి తుల్లో పనిలేక, భవిష్యత్తు అర్థం కాక ఊరెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.



సెకండ్ వేవ్ తర్వాత తనకు తాను గట్టి నిర్ణయం తీస్కొని బలమైన నమ్మకంతో తిరిగి హైదరాబాద్‌కు వచ్చి పంచాయతీ, రామన్న యూత్ సినిమాలు చేస్తున్న సినీప్రయాణంలో 'బలగం'సినిమాకొరకు దర్శకుడు వేణు యెల్దండి నుండి పిలుపు వచ్చింది. ఆ సినిమా ఆయనకు ఒక బలాన్ని, ఒక బలగాన్ని ఇచ్చింది. ఆ తరువాత వరుసగా భీమదేవరపల్లి బ్రాంచి, సైతాన్ (వెబ్ సిరీస్ ), లగ్గం, సివరపల్లి, కేసీఆర్, కోర్ట్, బద్మాషులు, ఛాంపియన్, వీణ సినిమాలతో వరుసగా తన సినీ ప్రయాణం కొనసాగుతోంది. బలగం, కోర్ట్ , బద్మాషులు సినిమాలలో చేసిన పాత్రలు తనను నటుడిగా మరో మెట్టు ఎక్కించడమే కాకుండా, తనను నమ్మిన వారికి, తాను నమ్ముకున్న వారికి కూడా ధైర్యాన్ని ఇచ్చింది. జీవితంలో కొన్ని ఒడిదు డుకులు ఎగురుకుంటున్నప్పటికీ తన చిన్ననాటి కల ఏదైతే నటుడిగా గుర్తింపు తెచ్చుకొని తనతో పాటు తాను పుట్టి పెరిగిన సిరిసిల్ల ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావడమే కాకుండా ప్ర స్తుతం విభిన్న పాత్రలు పోషిస్తున్నాడు. త్వరలో మారెమ్మ, ఇడుపు కాయితం , పళ్ళ బురుసు, అట్లాస్ సైకిల్ చిత్రాలతో మళ్లీ మన ముందుకు రాబోతున్నాడు.

# జయశంకర్ ఆశయాల మార్గంలో బీఆర్ఎస్..

### అభివృద్ధి తోనే జయశంకర్ ఆశయ సిద్ధి..

### 2028 తరువాత మళ్లీ మేమే..

### జయశంకర్ ఆశయాలను సంపూర్ణం చేస్తాం..

### షాద్ నగర్ బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ వై.రవీందర్ యాదవ్



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమ సాధనతో ప్రొఫెసర్ జయశంకర్ సార్ తో కలిసి పోరాడిన కేసీఆర్ అనంతరం ఆయన ఆశయాల సాధన కోసం నిరంతర కృషి చేశారని షాద్ నగర్ బిఆర్ఎస్ నేత కేశంపేట మాజీ ఎమ్మెల్యే వై. రవీందర్ యాదవ్ అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని షాద్నగర్ తిరుమల కాలనీలోని పార్క్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో చోట్ల కెసిఆర్, జయశంకర్ కలిసి ముందుకు నడిచారని గుర్తు చేశారు. షాద్ నగర్ నియోజకవర్గానికి కూడా ఉద్యమంలో భాగంగా ఈ ఇద్దరు పలుమార్లు వచ్చారని అన్నారు. జయ శంకర్ సార్ తెలంగాణ సాధన ద్వారా ఏ అభివృద్ధిని కోరుకున్నారో అలాంటి అభివృద్ధిని ముఖ్యమంత్రిగా పదేళ్లపాటు కేసీఆర్ బ్రహ్మాండంగా అందించారని అన్నారు. 2028 తర్వాత తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, అప్పుడు ఆయన ఆశయాలను సంపూర్ణం చేస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, వ్యవసాయం, విద్యుత్, సాగునీటి సమస్యలను తీర్చడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని అన్నారు. కెసిఆర్ తో పాటు ఉద్యమానికి వన్నెతెచ్చిన ఆచార్య జయశంకర్ సార్ ఎక్కడ ఉన్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆయన ఆశీస్సులు ఎప్పటికీ తెలంగాణ ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి, పార్టీ అధ్యక్షులు నటరాజన్, లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, గౌస్ జానీ, పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, జూపల్లి శంకర్, యుగంధర్, కానుగు అంతయ్య, శ్రీనివాస్ గౌడ్, నంద కిషోర్, చిన్న యాదగిరి, సర్పంచ్ జెట్ట కుమార్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ పట్వారీ, నాయకులు నక్కల వెంకటేష్, బిక్షపతి, భాను శర్మ, నందిగామ శ్రీనివాస్, ప్రవీణ్, ప్రేమ్ కుమార్ గౌడ్, నవీన్, విష్ణు, రవీందర్, ఇర్ఫాన్, దొడ్డి రవీందర్, శేఖర్, రాఘవేందర్, గుండు అశోక్, కంది రాఘవేందర్, పవన్ సింగ్, పాండు, రామకృష్ణ రెడ్డి, వినోద్, చీపిరి సాయి, సిద్దు యాదవ్, వెంకటేష్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, సంజు నాయక్, శ్రీకాంత్, ప్రవీణ్, రఘు, నవీన్ గౌడ్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు..

## పెద్దకొత్తపల్లి పిఏసిఎస్ కార్యాలయంలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** గురువారం పెద్దపల్లి మండలం: తెలంగాణ సిద్ధాంతకర్త, కోట్లాది మందికి ఆదర్శప్రాయుడు ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పెద్దకొత్తపల్లి పిఏసిఎస్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిఏసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైతులు, సిబ్బంది జయశంకర్ త్యాగాలను, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. జయశంకర్ నీళ్లు, నిధులు, నియామకాలు' అనే నినాదంతో తెలంగాణ ప్రజల్లో చైతన్యం తెచ్చారు. రైతు సంక్షేమం, సహకార రంగ అభివృద్ధి ఆయన ఆశయాల్లో ప్రధానమైనవి. పిఏసిఎస్ వ్యవస్థను బలోపేతం చేసి, రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు, ఎరువులు, విత్తనాలు అందించడం ద్వారా ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ కార్యాలయ సిబ్బంది, రైతులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయశంకర్ ఆశయాలను ఆచరణలో చూపిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## పెద్దాపూర్ గ్రామ అభివృద్ధికి అండగా ఉంటా: ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని హైదరాబాద్‌లోని వారి నివాసంలో పెద్దాపూర్ గ్రామానికి చెందిన పార్టీ నాయకులు,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి,ప్రజా సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాలు,పేదలకు సేవా కార్యక్రమాల విస్తరణ, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు అనంతరం ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ, పెద్దాపూర్ గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను. ప్రజలకు గ్రామానికి అవసరమైన ప్రతి సేవా కార్యక్రమంలో నా వంతు సహకారం అందిస్తాను .గ్రామ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా నిరంతరం సేవ చేస్తాను" అని ఉప్పల వెంకటేష్ అన్న తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, విజేష్ నాయక్,పవన్,రాఘవేందర్ తదితర గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ పోరాటం చిరస్మరణీయం



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన పోరాటం చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు, అందించిన స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఆయన చేసిన పోరాటాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ స్వామి, ఆర్డీవో షర్మిల, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆచార్య కొత్తపల్లి జయశంకర్ త్యాగం చిరస్మరణీయం

**పంచాయతీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**

**పంచాయతీ కార్యదర్శి రవి గౌడ్**



**ఇటిక్యాల/అక్షిత న్యూస్:** ఇటిక్యాల మండలం చాగాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త,ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ మార్గదర్శి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను పంచాయతీ కార్యదర్శి రవి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రవి గౌడ్ మాట్లాడు తూ... తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా విఅలుపెరుగని పోరాటం సాగించిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ త్యాగం చిరస్మరణీయమని రవి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సావిత్రమ్మ ఉప సర్పంచ్ పరుశురాముడు అంగన్ వాడి కార్యకర్తలు గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి జయశంకర్

**బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జయశంకర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జయంతి వేడుకలు**



**కాజిపేట్, అక్షిత ప్రతి నిధి:** తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ దిక్సూచి ఆచార్య జయశంకర్ జయంతి వేడుకను భారత రాష్ట్ర సమితి పార్టీ బాలసముద్రం నందు విద్యార్థి ఉద్యమ నాయకుడు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో గురువారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమానికి జయశంకర్ దిక్సూచిగా నిలిచారని అన్నారు. ఉద్యమానికి దిశానిర్దేశం చేశారని గుర్తు చేశారు. ఉద్యమ నాయకులు కేసీఆర్ వెంట నడిచి మార్గ నిర్దేశం చేశారని తెలిపారు. తెలంగాణ కోసం జీవితాన్ని దారపోసిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కేసీఆర్ జయశంకర్ జయంతిని, వర్ధంతిని అధికారికంగా నిర్వహించారని, యూని వర్సిటీకి జయశంకర్ పేరు పెట్టారని గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ ఉన్నన్నాళ్లు జయశంకర్ చిరస్మరణీయమని న్నారు.

కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట మెయిన్ రోడ్డుపై గుంతల పూడ్చివేత

**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.వెంకన్న**



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** కాజీపేట మెయిన్ రోడ్డుపై గుంతల వలన ఇబ్బందులు కలుగుతున్నాయి. వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేందుకు కాజీపేట ట్రాఫిక్ పోలీసులు చొరవ తీసుకున్నారు. డీజిల్ కాలనీ, కడిపికొండ, కాజీపేట మెయిన్ రోడ్డు పై ఉన్న గుంతలను ఆర్ఎంసితో పూడ్చివేశారు. ఈ చర్యల వలన ట్రాఫిక్ సజావుగా సాగుతుందని, భద్రత పెరుగుతుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.వెంకన్న తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు తీసుకున్న చొరవకు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# మెరుగైన విద్యుత్ సరఫరాకు 'ప్రజాబాట'

**సైబర్ సిటీ సర్కిల్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్,**

**ఇబ్రహీంబాగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ చంద్ర**

**ఇంటింటికీ వెళ్లి వినియోగదారుల సమస్యల పరిష్కారం**

**నెమలి నగర్‌లో విద్యుత్ శాఖ ప్రత్యేక కార్యక్రమం**




**హైదరాబాద్, ఆగస్టు 6 అక్షిత ప్రతినిధి:** వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు విద్యుత్ వినియోగంలో ఎదురవుతున్న సమస్యలను వేగంగా పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా "ప్రజా బాట -- బస్తీ బాట" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సైబర్ సిటీ సర్కిల్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇబ్రహీంబాగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ చంద్ర తెలిపారు. గ్రేటర్ సైబర్ సిటీ సర్కిల్ పరిధిలోని ఇబ్రహీంబాగ్ డివిజన్, నార్సింగి సెక్షన్‌లోని నెమలి నగర్ కాలనీలో గురువారం తెలంగాణ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు ఇంటింటికీ వెళ్లి వినియోగదారులను కలుసుకుని వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కరించే చర్యలు చేపట్టారు.



విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు, పాత విద్యుత్ పరికరాల మార్పిడి, భద్రతా చర్యలపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి తక్షణ చర్యలు చేపట్టారు. అలాగే విద్యుత్ సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులు, సిబ్బందిని ఎలా సంప్రదించాలి, ఫిర్యాదులను ఎలా నమోదు చేయాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్‌లో చెల్లించే విధానం, విద్యుత్ వినియోగంలో పాటించాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ విద్యుత్ వినియోగానికి సంబంధించిన సూచనలు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నప్పుడు ఫిర్యాదు చేసే విధానం, సౌర విద్యుత్ (సోలార్) ఏర్పాటు, ప్రభుత్వ రాయితీలు, వినియోగదారులకు అందుబాటులో ఉన్న సేవల గురించి అధికారులు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించడం ద్వారా విద్యుత్ సేవలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోందన్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ, ప్రతి ఫిర్యాదును నమోదు చేసి దశలవారీగా పరిష్కరిస్తున్నామని, వర్షాకాలంలో అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంబాగ్ ఇంచార్జి ఏడిఈ డి. సైదులు ఏఈలు, లైన్ సిబ్బంది, సాంకేతిక సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌కు ఘన నివాళి

**ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం**

**ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్. వెంకటరమణ**



**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్. వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జీఎం వెంకటరమణ మాట్లాడుతూ, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని అన్నారు. చిన్న వయస్సులోనే ఆయన సామాజిక చైతన్యం, తిరుగుబాటు భావనను ప్రదర్శించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమాజాభివృద్ధి, ప్రజాసేవ, కర్తవ్యనిర్వహణలో ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని అంకితభావంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన జయశంకర్ భావితరాలకు స్ఫూర్తిదాయకులని తెలిపారు. తదనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, తెలంగాణ సిద్ధాంతకర్తగా సమాజంపై చెరగని ముద్ర వేశారని అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆయన అందించిన మేధోసహకారం, దూరదృష్టి, నిరంతర కృషి భావితరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన బోధించిన విలువలు, నైతికత, సామాజిక బాధ్యతలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ప్రజా సంక్షేమం మరియు సమాజాభివృద్ధికి అంకితభావంతో పనిచేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అభిప్రాయపడ్డారు.తెలంగాణ ప్రగతి కోసం ఆయన ఆశయాల సాధన దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం గోవిందరావు, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఏఐటీయూసీ బ్రాంచ్ ఆఫీస్ బేరర్ సందేబోయిన శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, ఏజీఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ, ఏజీఎం (ఫైనాన్స్) బిబత్స, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, డీవైపీఎం హరీష్, సీనియర్ పీఓ మురళి, ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ సిహెచ్. సాగర్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ కే. సౌజన్య, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# పదవులు ఆశించేవాడు జాతిపిత ఎలా అవుతాడు..?

**రాష్ట్రాన్ని నిలువెల్లా దోచుకుంటే మహనీయులు అవుతారా..?**

**కెసిఆర్ కుటుంబంపై ఎమ్మెల్యే శంకర్ ధ్వజం**

**ఆచార్య జయశంకర్ జయంతి వేడుకల్లో "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్"..**

**షాద్ నగర్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు..**



**షాద్ నగర్ అక్షిత ప్రతినిధి:** నిస్వార్థంగా ప్రజల కోసం పనులు చేసేవారు.. ప్రాణాలు సైతం ఇచ్చేవారు జాతిపితలవుతారు.. కానీ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ పదవులు పొంది, కుటుంబాలకు కూడా పదవులు ఇచ్చినవారు జాతిపితలు ఎలా అవుతారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశ్నించారు. తెలంగాణతో నిజమైన జాతిపిత రాష్ట్రాన్ని దోచుకున్న కెసిఆర్ కాదని, రాష్ట్రం కోసం నిస్వార్థంగా పనిచేసిన ఆచార్య జయశంకర్ మాత్రమేనని అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను పట్టణంలోని మండల పరిషత్ ముందు గల ఆయన విగ్రహం ముందు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ లాంటి నాయకులు కేవలం ప్రజల కోసమే పనిచేసి వారి ప్రాణాలను సైతం అర్పించాలని, వారు రాజకీయంగా ఎలాంటి పదవులు కూడా ఆశించలేదని గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో కూడా ఎలాంటి పదవులు పొందకుండా ఆచార్య జయశంకర్ తన చివరి రోజు వరకు తెలంగాణ కోసం పోరాటం చేశారని అన్నారు. అలాంటి జయశంకర్ జాతిపిత అవుతాడు తప్ప ముఖ్యమంత్రి పదవులు చేపట్టి రాష్ట్రాన్ని నిలువెల్లా దోచుకొని, కుటుంబాలకు పదవులు ఇచ్చి వేల కోట్లు సంపాదించిన కేసీఆర్ జాతిపిత ఎలా అవుతాడని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టి ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో జయశంకర్ పోషించిన పాత్ర అత్యద్భుతమని అన్నారు. యువతను, విద్యార్థులను ఉద్యమం వైపు నడిపించడంలో జయశంకర్ సార్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. శ్రీకాంతాచారి లాంటివాళ్ళు ప్రాణాలు అర్పిస్తేనే తెలంగాణ వచ్చిందని, తెలంగాణ ఇవ్వాలమ్మ అంటూ వారు చనిపోయిన తీరును చూసి చెల్లించిన సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. అలాంటి రాష్ట్రానికి పదేళ్లపాటు పాలించి విచ్చలవిడిగా బీఆర్ఎస్ పార్టీలోకి పాల్పడిందని అన్నారు. ఆచార్య జయశంకర్ వల్లనే తెలంగాణ వచ్చినప్పటికీ కెసిఆర్ ఇది తన ఘనకారంగా చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ నేతలు, జేఏసీ నాయకులు కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ ,కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘు నాయక్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,కౌన్సిలర్ రాజు నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నల్లమోనీ శ్రీధర్,నేతలు జమృత్ ఖాన్, ఇబ్రహీం,దంగు శ్రీనివాస్ యాదవ్ , సోలిపుర్ శ్రీశైలం గౌడ్, వావిలాల సుజివన్, ముబరక్, జమల్ పూర్ చందూలాల్,యువ నాయకులు జాంగారి రవి, గిరిజన నేత శ్రీను నాయక్, తుపాకుల శేఖర్,జాంగారి జంగయ్య, ఖదీర్, యువ నాయకుడు గుట్ట రాజు, సీతారాం, విర్లా పల్లి అన్వర్,పద్మరం వెంకటేష్ యాదవ్ ,జేఏసీ నేతలు ఎం జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పి శెట్టి కరుణకర్ నక్క బాలరాజు యాదవ్, రామ రావు, టెలిఫోన్ వెంకటయ్య, బాధే పల్లి సిద్దార్థ,నర్సింహులు, కృష్ణయ్య, రంగయ్య, కాషన్న , బాలరాజు, క్రాంతి కుమార్,కత్తి చంద్రశేఖర్ అప్పా, టి ఎన్ జీఓ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పోలే శ్రీహరీ,టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగాపగా జంగయ్య, రియల్ ఎస్టేట్ వ్యాపార అధ్యక్షుడు రాజు గౌడ్, ఉద్యమ కారులు దొడ్డి రవీందర్,మేకల వెంకటేష్ , రవి కుమార్ గౌడ్, సునీల్ రెడ్డి, అన్నారం బాలు నాయక్,గడ్డమిధీ రమేష్ గడ్డం జంగయ్య,యువసత్త అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**కాశీబుగ్గ, అక్షిత న్యూస్ :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ మలిదశ ఉద్యమ నాయకులు కీ,, శే,, పెద్ది సుదర్శన్ రెడ్డి ఇరువురి జయంతి సందర్బంగా వరంగల్ జె. పి. ఎన్ రోడ్డు లో తెలంగాణ ఉద్యమకారుల సంఘం వరంగల్ తూర్పు ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జయశంకర్ సార్ చేసిన కృషి ని స్మరించుకొని వారి ఆశయాలను కొనసాగించాలని కొన్ని యాడారు . ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారుల సంఘం వరంగల్ తూర్పు ప్రతినిధులు పులి సురేష్, కుందారపు రాజేందర్, కొమ్మిని సురేష్, పోలెపాక ప్రశాంత్, కొడారి రవి , రాం పెల్లి శ్రీనివాసాచారి , గన్నరపు కుమార్, రాచర్ల రాము, పోలెపాక రాజు, మొలంగూరి నెల్సన్, బొలిశెట్టి అశోక్ , పసునూరి రమేష్, చిమ్మని గోపి, అభిలాష్, చెన్నూరి నటరాజ్,మేకల కృష్ణ, కర్నెకంటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురు వారం క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ కీలక పాత్ర పోషించారని, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు భావితరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు.కమిషనర్ ఎన్. మురళీకృష్ణ మాట్లాడుతూ జయశంకర్ సేవలు, త్యాగాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఆయన చూపిన ప్రజాసేవా మార్గంలో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి, మున్సిపల్ కమిషనర్ ఎన్. మురళీకృష్ణ, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొని ఆచార్య జయశంకర్ కు ఘనంగా నివాళులర్పించారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

**చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**

**సీఐ జీ మన్మధ కుమార్**



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త,ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ మార్గదర్శి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను సీఐ జీ మన్మధ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సీఐ మన్మధ కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా అలుపెరుగని పోరాటం సాగించిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ త్యాగం చిరస్మరణీయమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్ భార్గవ్,ఎస్సై రాంబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు రక్షణ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

**మహిళల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం**

**మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం...**

**చౌటుప్పల్ సిఐ జీ మన్మధ కుమార్**




**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** మహిళలు, చిన్నారుల భద్రతే తమ ప్రథమ కర్తవ్యమని, మహిళలు రక్షణ చట్టలపై అవగాహన పెంపొందించుకోవాలని చౌటుప్పల్ సీఐ జీ మన్మధ కుమార్ తెలిపారు. గురువారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి ధర్మోజీ గూడెం గ్రామంలోని జెన్‌టెక్ కంపెనీలో చౌటుప్పల్ సీఐ జీ.మన్మధ కుమార్ ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మహిళలు విధులు నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, లైంగిక వేధింపులు, సైబర్ వేధింపులు వంటి తదితర సమస్యలపై అవగాహన కల్పించారు. అలాగే షీ టీమ్స్ , ఉమెన్స్ సేఫ్టీ , క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్,మహిళలకు అందుబాటులో ఉన్న పోలీస్ సేవలు, చట్టపరమైన రక్షణ చర్యల గురించి వివరించారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడానికి, వారిలో ఆత్మస్థైర్యం ఇవ్వడానికి ప్రభుత్వం అనేక చట్టాలను తీసుకు వచ్చిందని వివరించారు. అత్యవసర పరిస్థితులలో తక్షణ సహాయం కోసం 112 కు డయల్ చేయాలని, స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సూచించారు. మహిళలు ధైర్యంగా ఉండాలని, పోలీసులు ఎప్పుడు ప్రజల రక్షణ కోసం అందుబాటులో ఉంటారని భరోసా కల్పించారు. మహిళలు, బాలికలు తమ హక్కులను, రక్షణ చట్టాలను తెలుసుకోవాలని సూచించారు.

మహిళలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. మహిళల భద్రతకు చౌటుప్పల్ పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని సీఐ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీసు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# సమస్యల వలయంలో మఖ్తల్ పీఎం శ్రీ పాఠశాల..

### మక్తల్ పట్టణంలో కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల పీఎం శ్రీ పాఠశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: ఏబీవీపీ

**నారాయణపేట జిల్లా,అక్షిత ప్రతినిధి:** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణానికి కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పీఎం శ్రీ పాఠశాలలో ఎందరో విద్యార్థులను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దిన పాఠశాలను మాత్రం సమస్యలు వెంటాడుతున్నాయి.ఈ విషయంపై ఏబీవీపీ నాయకులు సందర్శించిన సమయంలో విద్యార్థులు మరియు పాఠశాల ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీయగా జిల్లాలోనే అత్యధిక సమస్యలు ఈ పాఠశాలలో నెలకొన్నాయని వారి దృష్టికి రావడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్ మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గతంలో కూడా ఈ సమస్యల పై మండల విద్యాధికారి కి మరియు ప్రిన్సిపాల్ కు సమస్యల పరిష్కారం గురించి వారి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు పరిష్కరించకపోవడం పై ఏబీవీపీ నాయకులు వారిపై అసహనం వ్యక్తం



చేశారు.విద్యార్థులను వెంటాడుతున్న ప్రధాన సమస్యలు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు,మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు బహిరంగంగా వెళ్లడంతో కాలనీవాసులు వారిని దూషించడం జరుగుతూ వస్తుందని వాపోతున్నారు.విద్యార్థినిలకు కూడా సరిపడా మూత్రశాలలు లేకపోవడంతో ఎవరికి చెప్పుకోలేక సతమతం అవుతున్నారు.వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని వెంటనే అదనపు మూత్రశాలలను నిర్మించాలని మరియు ఏదైతే ప్రహరీ గోడ కూలినప్పటికీ ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడంతో పందులు,కుక్కలు పాఠశాలలోకి రావడం వలన విద్యార్థులు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు.అలాగే రాత్రివేళ లో ఇతరులు పాఠశాలలో చొరబడి అసాంఘిక కార్యక్రమాలకు పాలుపడుతున్నారు.చాలామంది పాఠశాలలలో మంచి విద్య ఉందని ఇక్కడ చేరుతున్నప్పటికీ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేకపోవడం మరియు అదనపు తరగతులు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు చెట్ల కింద మరియు పూర్తికాని భవనాలలో బెంచీలు లేక నేలపై కూర్చొని చదువుతున్నారు.ఉన్న తరగతి గదుల్లో కూడా బెంచీలు లైట్లు ఫ్యాన్లు సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు.అదనంగా హిందీ టీచర్ వెంటనే నియమించాలి అలాగే అన్ని సబ్జెక్టులకు బోధకులు ఉండే విధంగా చూసుకోవాలని లేనియెడల నియమించుకోవాలని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఈ విధంగా అన్ని సమస్యల గురించి పాఠశాల ప్రిన్సిపాల్ మండల విద్యాధికారి కి వినతిపత్రం అందజేసి ఇట్టి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్, నవీన్,రాకేష్,ప్రణీత్,పవన్,శివ,విజయ్,నిఖిల్,సందీప్ ,శ్రీరామ్,రాఘవేంద్ర,రవి,ప్రశాంత్,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా పోలీసు కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త జయంతి వేడుకలు

### తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం..జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్



**నారాయణపేట జిల్లా, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంతపరంగా బలమైన పునాది వేసి,తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు,తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం,సామాజిక న్యాయం,సమాన అభివృద్ధి కోసం అంకితం చేశారని అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి ఆయన అందించిన మేధోపరమైన మార్గదర్శకత్వం,నిబద్ధత,త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతాయని పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ కేవలం ఉద్యమకారుడే కాకుండా గొప్ప విద్యావేత్త, ఆలోచనాపరుడు, సమాజ సంస్కర్త అని ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ కొనియాడారు.యువత ఆయన నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం,విలువలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. దేశం,రాష్ట్రం పట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డి.సి.ఆర్.బి డీఎస్పీ మహేష్,ఆఫీస్ సూపర్డెంట్ శ్యామ్ సుందర్ రాజు,ఎస్సై లు పురుషోత్తం,శ్రీనివాసులు,శ్వేత,శిరీష,వివిధ విభాగాల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు అర్పించారు.

## నరసింహ పురం గ్రామంలో భూతగాదాలు



**కోదాడ అక్షిత ప్రతినిధి:** ఆకు పాముల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 591 భూమి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన భూమిపై కొందరు కావాలనే వివాదం సృష్టిస్తూ, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని భూమి యజమానులు ఆరోపించారు. గతంలో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి తమకు అనుకూలంగా నివేదిక ఇచ్చారని వారు తెలిపారు..సర్వే నంబర్ 591లోని భూమి నరసింహపురం గ్రామ కాపురస్తుడు కారంగుల కాశయ్య నుంచి వారసత్వంగా కారంగుల రామయ్య, వీరయ్య, వెంకటనారాయణ, లక్ష్మయ్యలకు వచ్చిందని, అనంతరం వారి వారసులకు సంక్రమించిందని భూమి యజమానులు తెలిపారు.

2010-11 సంవత్సరంలో కారంగుల లక్ష్మయ్య నుంచి పందిరి నాగిరెడ్డి సుమారు గా ఎకరం భూమిని కొనుగోలు చేశారని చెప్పారు. అయితే కారంగుల బిక్షం, వెంకమ్మ, కుక్కడపు నాగమణి, వినయ్ తదితరులు కావాలనే తమ భూమిపైకి వస్తూ, సోషల్ మీడియాలో తమపై అసత్య ప్రచారం చేసి పరువు నష్టం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

గతంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో, ఎమ్మార్వో ఆధ్వర్యంలో సర్వే నిర్వహించగా, కారంగుల బిక్షం, వెంకమ్మలకు ఎలాంటి ఆధారాలు లేవని, ఈ భూమిపై వారికి హక్కులు లేవని అధికారులు తేల్చినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా

అసత్య ప్రచారం నిలిపివేసి, తమ భూమిపై ఎలాంటి జోక్యం చేసుకోకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని భూమి యజమానులు కోరుతున్నారు.

## దాతృత్వం చాటుకున్న కూరెళ్ళ శ్రీనివాస్

### కూరెళ్ళ శ్రీనివాస్ సేవలు ఆదర్శనీయం....

### లింగోజిగూడెం జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి మాధవరెడ్డి

### లింగోజిగూడెం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు రూ.50 వేల స్పోర్ట్స్ యూనిఫాంల పంపిణీ...



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** విద్యార్థుల అభ్యున్నతి, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించాలనే సంకల్పంతో లింగోజిగూడెం జడ్పీహెచ్ఎస్ లో గురువారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి మాధవరెడ్డి ఆధ్వర్యంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ -శైలజ దంపతులు పాఠశాలను సందర్శించి పాఠశాల విద్యార్థులకు రూ.50 వేల విలువైన స్పోర్ట్స్ యూనిఫాంలను వారి చేతుల మీదుగా అందచేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి మాధవరెడ్డి మాట్లాడుతూ.. పదవీ విరమణ అనంతరం కూడా పాఠశాలను మరువకుండా విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం సహకరిస్తున్న కూరెళ్ళ శ్రీనివాస్ సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. విద్యార్థులపై ఉన్న ప్రేమ, ఆప్యాయతకు గుర్తుగా స్పోర్ట్స్ యూనిఫాంలను అందించడం అభినందనీయమని పేర్కొంటూ పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ పంతంగి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ..రిటైర్మెంట్ తర్వాత కూడా పాఠశాలతో వారికి ఉన్న అనుబంధాన్ని కొనసాగిస్తూ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతున్న కూరెళ్ళ శ్రీనివాస్ ప్రతి ఉపాధ్యాయుడికి ఆదర్శమని అన్నారు. విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభను గుర్తించి యూనిఫాంలను బహూకరించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడుతూ స్కూల్ కాంప్లెక్స్ తరఫున అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించి, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పాఠశాల అభివృద్ధికి తమ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి మాధవరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం అరుణ, పురుషోత్తమ చారి, విజయలక్ష్మి, రమేష్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, దేవేందర్, రూప, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..



**మల్యాల అక్షిత ప్రతినిధి:** జగిత్యాల జిల్లా పరిధిలోని పెగడపల్లి, మల్యాల, కొడిమ్యాల మండలాలకు సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా యూనిట్ నిర్మాణ పురోగతిని పరిశీలించిన కలెక్టర్, పనులను నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. యూనిట్ ఏర్పాటుకు అవసరమైన యంత్రాల కొనుగోలు, యంత్రాల నిర్వహణ విధానాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మూడు మండలాలకు ఉమ్మడిగా ఈ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్‌ను ఏర్పాటు చేయడం వల్ల ప్లాస్టిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్మూలించేందుకు వీలు కలుగుతుంది. దీనిద్వారా పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ పారిశుద్ధ్య మెరుగుదలతో పాటు స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) లక్ష్యాల సాధనకు పెద్దపీట వేసినట్లవుతుంది. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, వర్గీకరణ, రీసైక్లింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించి పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ఈ యూనిట్ ఎంతగానో ఉపయోగపడుతుంది.

**మానాల గ్రామంలో 'వివో' భవనం పరిశీలన**

అనంతరం మల్యాల మండలం మానాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న వివో భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణం దాదాపు పూర్తయినందున, మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. దీనివల్ల మహిళా సంఘాల సభ్యులకు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఈ పిఆర్ లక్ష్మణ్ రావు, ఎంపిడివో స్వాతి, తహసీల్దార్ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ జయ ప్రసాద్ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.